



కీర్తనలు


భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

అభినవ శ్రీ కృష్ణ లీలలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలుపైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలుపైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018622


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఇత్యాది

కృష్ణాజిల్లా యర్నగూడెం తాలూకా గోపాలపుర నివాసుండగు

శ్రీమాన్ బృందావనం రాఘవాచార్యుల వారిచే

రచియింపబడి

గోదావరిజిల్లా పోలవరం డివిజన్ కన్నాపుర నివాసులగు

మహారాజశ్రీ గెడా గెరటయ్యగారికి

అంకితముగా నీయబడినది.

శుభమస్తు.

అభినవ శ్రీకృష్ణలీలలు.

విష్వక్సేన ప్రార్థన.

గీ. విష్ణు సైన్యాధిపుడవునై ♦ నెలయువాడ
సూత్రవతింతోడ సయ్యాట ♦ లాడువాడ
పుడమి జనులచే పూజలు ♦ బొందువాడ
వేత్రహస్తుడ కృపజూడు ♦ వేడ్కతోడ.

1. కీర్తన.

సావేరిరాగము—ఆదితాళము.

నిన్నే నమ్మితి శ్రీహరి - శ్రీ చక్రధారీ॥ నిన్నే॥
పన్నగారివాహా నీవేగతి నీ - కన్న నాకు దిక్కెవ్వరెన్నగను। సన్ను
తాంగ యాపన్నరక్ష-సుప్రసన్న వరద-నన్నుబ్రోవు శ్రీధర॥ నిన్నే॥

అంబరీష రుక్మాంగద పాలక - శంబరారి సన్నుత పదయుగళ ।
కంబుకంఠ పీతాంబర వరధర-కామజనక సామజవర సన్నుత॥ నిన్నే॥
మారకోటినిభ - నీరజభవనుత - సారసాక్ష వేరుశాయకుర। మేరు
శైల సమధీర వీర - కరుణా రసార్ద్రి - గిరటయాఖ్యపాలక॥ నిన్నే
నమ్మితి శ్రీ హరీ॥

2. కీర్తన.

యవనారి [అనే వర్ణ మట్టు.]

దేవా బ్రోవా - రావా నను గావా । భావమందున నమ్మి నేనిటు
భక్తిచే ప్రణుతింతురా॥ దేవా॥
పద్మానేత్ర - పరమా పవిత్ర । పాలకడలి శయనన దుష్ట డ - బాపు
డను దరి జేర్చరా॥ దేవా॥

రామచంద్ర - రమ్యగుణ సాంద్ర । పామరుడ పాపాత్ముడను నా - దేవా॥
పాపము లెడ బాపరా॥
యిందిరేశ - యినకులాధీశ । సుందరంబగు పాదములకును - వంద దేవా॥
నం బొనరింతురా॥
శేషశయన శశిరవి నయన । భాసమాన విలాస - గెరటయ దాస
పోషణ బ్రోవుమా॥ దేవా బ్రోవా॥

3. కీర్తన.

కోమలాంగి తాళ కున్నదిరా [అనే వర్ణ మట్టు.]

రామ నీ నగుమోము జూపుమురా - కోమల ఘన శ్యామ॥ రామ॥
సోమశేఖరాది వినుతపదయుగ-ప్రేమజూడు కామజనక శ్రీధర॥రా॥
సుందరమగు మో - మందము జూడగ । డెందము వేడుక - నొందు

చున్నదిర । యిందు ధర సురేంద్ర వంద్య నీపద - ద్వంద్వాములే నమ్మి । నందాన మిసేదను॥ రామ॥
కన్న తండ్రి యీా పన్నరక్ష నీ కన్న నాకు దిక్కెవ్వ రెన్నగను । ఎన్ని గతుల సన్నుతింతు శ్రీ హరి । కన్నాడ రాయకు - నిన్నే నెర నమ్మితిని॥ రామ॥
మారి జనక - రిపుమారణ విగ్రహ । నారదాది సుర - నతియుత పదయుగ । నీరజాక్ష రెరటయాఖ్య పోషక - నీ నామ మేప్రొద్దు। నింపుతో దలచెద॥ రామ నీ నగు మోము జూపుమురా॥

4. కీర్తన.

పరమాత్మ పరంధామ పరమేశ బ్రోవుమా [అనే వర్ణ మట్టు.]
శ్రీపతి నీవే గతి - భూపతి బ్రోవుమా । నీ ప్రాపే గోరితిని - శ్రీ పాద వేడితిని । ఆపాద లెల్ల దీర్చి - ఆదరించుము కేశవా॥ శ్రీ॥

నారదనుత శౌరీ నమ్మితి నరహరి । కోరితి నీ కన్న - వేరెవరు
న్నారన్న । సారసాక్ష నేను జేయు - నేరములను గావుమా॥ శ్రీ॥
మందర గిరి ధర - మాధవ బ్రోవరా । బృందారకాధార - కంద
ర్ప సుందార । యిందిరా రమణ నీకు - సందేహ మేమిరా॥ శ్రీ॥
వాసిగ శ్రీ గిడానందాబ్ధి సోముడా - భాసిల్లు గిరటయాఖ్య పాలక
నిన్నే నమ్మి । ప్రార్థన జేతు-పరమ పురుష-నన్ను బ్రోవుమా॥ శ్రీ॥

5. కీర్తన.

రాజరాజ గజాననా [అనే వర్ణ మట్టు.]

రార లోక రక్షణా - రఘుకుల సంరక్షణా । రారా నమ్మినారా -
సకలార్తిభంజనా। రాజిల్లు మోముతో-నీజగదాధారాయిటు॥ రార॥
హరిహరి నారాయణా - ఆపదోద్ధారణా। మురహర. నా మొర విని
యిటువరములొసగుమా । వర శేషాతల్పక-సురమునిపాలక॥ రార॥

శంఖ చక్రధారణా - శతృజన విదారణా । సంకటములు బాపి సర
గునకృపజూడు-శంక యేలరా । పంకజలోచన-పాపవిమోచన॥ రార॥
రార గెరటయాఖ్యుని - రాపుశాయక బ్రోవుమీ । సురమునినుత-
కరివరదా కరుణ జూడుమా । కోరితి నీ దయ - వారిజాక్షు యిటు॥
రార లోక రక్షణా॥

6. కీర్తన.

యింతీ విను యీ బువ్వము [అనే వర్ణ మెట్టు.]

నారాయణ నామమును - పారాయణ చేసినను। ఘోరామైన పాప
ములు - దూరాముున తొలగిపోను॥ నారా॥
వాసుదేవా కృష్ణాయుని - ఒక్క ఘుడీ నుడివినను । బాసీపోవు బ్రి
హ్మ హాత్య - పాతకము లన్ని భువి॥ నారా॥

రాధా కృష్ణా మాధవని - రమ్యముతో దలచినను । మోదామున
బాయు - యమ బాధా లన్ని వేగామున॥ నారా॥

ధరణిగడ - గెరటయాఖ్య దయతో బ్రోచు । పరమాత్ముని -
స్థిరముగను నమ్మినను । శిశు డిచ్చు సిరులెల్లను॥ నారా॥

7. కీర్తన.

బ్యాండు స్వరము.

నీవె దిక్కు శ్రీహరీ - నిన్నె నమ్మితి నరహరి । రావె నీదు మోము
జూప - రాక్షసాంతక నమో నమో॥ నీవె॥

పంకజాక్ష బ్రోవరా - పాపనాశనావరా । సంకటములు దీర్చరా -
సాగిలి మొ్రక్కేనురా॥ నీవె॥

వేరు శాయ బోకురా - వెంకటేశ గావరా । మార జనక బోగి
వరా - మదిలో నమ్మి యుంటిరా॥ నీవె॥
ధరణి గెడాయుస్వాయు - దైన గెరటయూ దొరన్। మరువకాను నిర
తమ్ము - మాధవ కృప జూడరా॥ నీవె॥

8. కీర్తన.

దేవాధిదేవా నీ సేవకుడగు నన్ను గావ రాద వేగమే [అనే వర్ణమట్టు.]

ఆపాదదీర్చర - భూపరిపాలక । శ్రీపతి నను గావరా॥ దేవా॥
ఆపా॥ పాపములను బాపి - భక్తవత్సల దేవ । శ్రీపతి కృపజూపరా॥
దేవా॥ ఆపా॥ మందర గిరి ధర మాధవ నీ పాద - ద్వంద్వాములే
నమ్మితి ॥దేవా॥ అపా॥ పామరుడను జడుడ - పాపిని మూఢుని ।
కాపాడి యెటు బ్రోతువో ॥దేవా॥ ఆపా॥ తామరసాక్ష నీ దయకు

పాత్రుడనైతి - తప్పులెన్నక బ్రోవుమా ॥దేవా॥ ఆపా॥ కన్నాపురీశ
నీ కన్న దిక్కెవ్వరు - యున్నారు యీ జగతిలో ॥దేవా॥ ఆపా॥
ధరణిని శ్రీగడా - గెరటయ దొర నెపుడు । దయతోడ కాపా
డుమా ॥దేవా॥ ఆపాద దీర్చర॥

9. కీర్తన.

పాలకడలి శయన రార [అనే వర్ణ మట్టు.]

వేగ నన్ను గాచి బ్రోవరా - శ్రీరామచంద్ర॥ వేగ॥
నాగశయన నిన్ను యిపుడు - నమ్మి నేను బిల్వగానే । నా మొరా
లకించవేమిరా - శ్రీరామచంద్ర॥ వేగ॥
వాలి నొక్క కోలనేసి - బాలుడైన తారాసుతుని । జాలిదీర్చి
బ్రోవ లేదుగ - ఆ తారా మొరవిని॥ వేగ॥

రాతియైన అహల్య నపుడు - ప్రీతిచేత నాతిని జేసి । పాతకములు బాపి బ్రోవవా - అహల్యా జేయు। పాతకములు - బాపి బ్రోవవా । శ్రీరామచంద్ర॥ వేగ॥

అట్టి దశరథు గర్భమందు - బుట్టి రావణు తలలు గొట్టి । అట్టి విభీషనుని బ్రోవవా - ఆ లంకయు నిచ్చి । శ్రీరామచంద్ర॥ వేగ॥

తాపసాది వినుత నీదు ప్రాపు గోరి యున్నవాడ - ఆపదాల నెల్ల దీర్చరా - ఓ పాప రహిత॥ వేగ॥

ధరణిలో శ్రీ గెరటయాఖ్యా దాసుని మొర విని వేగా = దయతో మోక్షము నిచ్చి బ్రోవరా । తామాసా రహిత॥ వేగ॥

1. తత్వము.

[ఫరజు—ఆదితాళము.]

మనసా నీ వెగసి పడకె - యీ మాయలోబడి చెడకె । కాయా
ము స్థిరమనకె॥ మనసా॥

పన్నుగ నీ నోట బలుకావు శ్రీహరిని - తన్నివేతురు నిన్ను దండా
ధరుని భటులు॥ మనసా॥

యిండ్లు ధనము పశువులెల్లా కల్లలు సుమ్ము - పెళ్లాము బిడ్డాలు
భ్రాతపితృమాతలు । నీ వెళ్లాగ నిన్నంపను - ఒకరురారూర నీవెం

లనూ । నిముషముంచారురా యింటను - కళ్లుమూసి పెద్దకాష్టము
లపైబెట్టి । వెళ్లివత్తు రంత - గొల్లూన ఏడ్చుచు॥ మనసా॥

కాసులు వరహాలు కడుపెద్ద మొహిరీలు వేసుకు మెడనిండ-వేడ్కా-
తో మురిశేవు। వేడుక యన్నాళ్ళురా - యింత ఆశ నీకేలానురా।
యమపాశములో బడకురా - కాశీ కోకలు గట్టి కాలూనిదూతలు
గట్టిగొంపోవ। నీ కాసు లేమైపోవు॥ మనసా॥

అర్థాపేక్షచేత - హరిని మరచి। కాలవ్యర్థముగ గార్ధభంబువలె
దిరుగుచు - పరమార్థ చింత మానుచు। హరి భక్తుల దూషిం
పుచు - సార్థకంబు లేని సంసారము నమ్మి। భద్రాద్రిగిరీశుని - భజన
మరచి నీవు॥ మనసా॥

వాశిగ శ్రీ గెరటయ్యాఖ్యుని బోధిచేటి - వాసుదేవు నామమొక్క-
సారి మృదు। వాక్కులతో నుడువక-మాంస కండాలను బెంచుక।
కండ్ల కావరమూ దెలియక - ఎద్దులవలె తిరిగి। యెడలేని మో
హమున - ముద్దియల వలపులలో। మునిగియుంటివి నీవు॥ మనసా॥

2. తత్వము.

గోదావరీ తీరంబు [అనే వర్ణ మట్టు.]

బొమ్మలాట జగము - యీ బొందికి భ్రమజెందకుము। దీని నమ్మి
నకష్టమ్ము - నరకమ్ము నిజము సుమ్ము॥ బొమ్మ॥
తల్లిదండ్రి హితులు - ప్రియమైన భార్య సుతులు వల్లకాటివరకె
గాని - వచ్చేదు లేదు పైని॥ బొమ్మ॥
కూడబెట్టు భ్రమను - గొనిపోడు ధనము తుదను। విడనాడును తన
గృహము - వెళ్లిపోవును యమపురము॥ బొమ్మ॥
పంచ ప్రాణములను - బొంది బాసిపోయిన తుదను। వుంచరునిమి
షమును - వేగ గొంచు పోదురు శ్రమను॥ బొమ్మ॥
పరలోక సాధనంబు - పరమాత్ముని భజనంబు నరవరులకు సుక
రంబు - నారాయణ నామంబు॥ బొమ్మ॥

మాధవ స్మరణంబు - మడియించును పాపంబు । గొరటయు పోవక నమ్మ కైవల్య మిచ్చును సుమ్ము॥ బొమ్మ॥

3. తత్వము.

జంఝూటి—ఏక తాళము.

రాగలదు యమబాధ - ముందు రాగలదు యమబాధ । రాక ముందే హరిని - రమ్యముతో దలచండి॥ రాగ॥

అప్పలార మనకు తిప్పాలున్నవి ముందు - యిప్పుడె శ్రీ హరిని । తప్పక వేడండి॥ రాగ॥

కల్లలాడకండి - కలిమి నమ్మకండి । కళ్లు దెరచి లక్ష్మీవల్లభుని దలచండి॥ రాగ॥

దండధరుని భటులు - దయ దలచ రిక మనల। కుండాలికయనూని యుండాక వేరండి॥ రాగ॥

కాలూని దూతలు = గట్టి కొట్టాక ముందే । పాల్కడలికయనూని భక్తితో వేడండి॥ రాగ॥
వాకిగ శ్రీ గరటాయాఖ్యాని బోధించే = వాసూదేవు నెపుడు వదలక దలచండి॥ రాగలదు యమ బాధ॥

4. తత్వము.

జంఝూటి—ఏకతాళము.

క్రిందు మీదెరుదవు జీవ = ఆ యిందిరేశుని దలచలేవ । ఎందుకు యీ శ్రమ భావ = మందు పరమునకు జేరు త్రోవ । గనలేవ = పాపిజీవ॥ ఏర॥ క్రిందు॥
సారము లేనిది పెంట = సంసారము నమ్మకు తంట । వెళ్లిపోయ్యేనాడు దంట = వేరొక్కరు రారు నీవెంట । చూడు కంట = వట్టి శుంఠ ॥ఏర॥ క్రిందు॥

తొమ్మిది రంధ్రాల గంప = దీని నమ్మరాదుర ముం్లకంప | మల
మూత్రముల మురికి కొంప = భ్రమసి చెడిపోక యిది నీకు సొంప |
క్రిందు॥
నీకు యింప॥ ఏర॥

దేహము స్థిరమని యనకు = దేవదేవ్రుని విడనాడి చెడకు | చాల
ధన మున్నదని మిట్టిపడకు = నిన్ను మొట్టు యముడు తుట్టతుదకు |
క్రిందు॥
గర్వపడకు = బొర్లపడకు॥ ఏర॥

గిరటయాఖ్యాని ముద్దుమాట = నమ్మి గోవింద యనర నీ నోట | బొమ్మ
పరమునకు జేరు బాట = దీని భావములో నమ్ము ఝూట |
క్రిందు॥
లాట॥ ఏర॥

5. తత్వము.

రక్షించవే యీశ్వరమ్మ [అనే వర్ణ మట్టు.]

కాలా య
కాలామంతా వ్యర్థమాయె = కమలనాభుని దలచవే |

ముని దూతల్ వచ్చి = కట్టి యీడ్చుక పోముందే॥ కాలా॥

నీటి బుగ్గ వంటిది కాయము = నిత్యమాని నమ్మకువే । బూటక
సంసార మిదియు బుద్ధి దెచ్చుక బ్రతుకవే॥ కాలా॥

పాపములు జేసి నరక = కూపములో బడకువే । శ్రీపతి నారాయ
ణుని = స్థిరముగను నమ్మవే॥ కాలా॥

మూడు రోజుల బ్రతుకు కింత = మురిసి చెడి తిరుగకే । మూత్ర
మలముల తిత్తి వట్టి = మురికి తోలు నమ్మకే॥ కాలా॥

వచ్చి తోలు ప్రతిమల జూచి = భ్రమసి మాయలో బడకూవే ।
సచ్చిదానందుని పాద = స్మరణ నీవు మరువకే॥ కాలా॥

ధరణిలో శ్రీ గౌడాన్వయ = గౌరటయ దొర నెప్పుడు । మరువకను
బ్రోచుచుండె = మాధవుని దలచవే॥ కాలా॥

6. తత్వము.

దేహము స్థిరమనకు - మనసా దేవుడు లేడనకూ । చెడకు॥ దేహ॥ మోహ సముద్రములోన మునింగియు-ముందు జరుగు యమదండన దెలియక॥ దేహ॥ కల్లలాడబోకు - నొకరితో కయ్యమాడబోకు । కాలయముడు నిను గట్టి యీడ్చుతరి - గోలబెట్టి నీ వేడ్తువు నిజముగ॥ దేహ॥ చుట్టపక్కములను నమ్మియు మిట్టిపడకు మికను - మొట్టి యముడు నిను గట్టుకపోవగ । చుట్ట మొకరు నీ జోలికి రారిక॥ దేహ॥ బిడ్డల నమ్మకు - యొకరికి చెడ్డ చేయబోకు । అడ్డ మొకరురా రంత్యకాలమున-చెడ్డ కింకరులు చెంపలు గొట్టక॥ దేహ॥ మూఢుడ నీ కికను - ఎప్పుడో మూడును చావికను - ఏడుకట్ల సవ్వారి జేసి నిను - ఏటిగట్టునకు నీడ్చుకుపోదురు॥ దేహ॥ ఆశచేత

చెడకు - యమపాశములోఁబడకు| వాసిగ గొరటయు దానవరదమదా-కేశవు భజనలు జేసుకొనుము యిక|| దేవా||

1. కృష్ణలీల.

కాంభోజి——అటతాళము.

నందతనయ నీవు - యెందుకీ తొందర | మందలో నుండి నా మగడు వచ్చెడి వేళ|| నంద|| కందర్పజనక నా నిందపాల్సేయకు - వందన మిడెద నీ సుందార పదములకు | కుందరదనా లరుగో చూడార - మనవంక తిరిగి మందహాసము చేయుచుండెనురా | మన కిద్దరికి - పొందు జరుగుట దుస్తరంబురా | అల్లదిగో వినుము - ముందరింటిలో సందడాయెనురా | ఎందు కిక యారళ్లు - మారాముళ్లురా | నీ విందు రాకిక ప వెనుక చూడ దత్త| మూాల

గదిలో యున్న దదిగో॥ నంద॥ కురులు నున్నగ దువ్వి కొప్పు బెట్టితి సామి। కొప్పు చెదరితే - అత్త కోపగించు నేమొ। విరులు కొప్పులోన ముడువకురా - విభు డింద్రజిత్తు। త్వరలో వాసన పసియు గట్టునురా - బల్ పచ్చి తురక నరుకులాటంటేను వెరువదురా। పరసతుల పొందు - ప్రాణహాని। ఏమి హాయిరా - మురహరా నా మాటలను నొక మూల దోసియు। చెరగు విడువక। పరిపరి విధములను చెయ్యిబట్టి బ్రతిమాలెద విదేమి॥ నంద॥ ధరణిలో శ్రీగౌడ గౌరటాయాఖ్యుని బోసిచె - దొరవని చూడదు। మరదికోపదారి మామ జూచిన మచ్చమాపునురా - కోపము బడకు। మాపటికి నే నొక మాయ వేషము బన్నిదానురా - కారణము లేకుండగను నే కడకు బోతిని। యనుచు బొంకియు వేరుగా పవళింతు పెరటిలో - వేడ్కతో నీ వటకు రమ్ము॥ నంద॥

2. కృష్ణలీల.

శుద్ధసావేరి—అటతాళము.

విన్నావటమ్మా యశోద - నీ చిన్ని తనయుని పరియాద । నిన్న
రాత్రిరి విభుని కన్నామిడుచుండగ చిన్ని కృష్ణుడు నన్ను కన్ను గీటు
చువచ్చి - సన్నతాంగిరొ వినుము । నీ సఖుడున్న భయమేమున్న
దని నా - కన్నుదోయిని మూసి చట్టిలో వెన్న నెత్తుకు నల్లినాడే॥
విన్నా॥ ఎట్లు జేతుము యీ కాపురము - యీ పాట్లు ఏమని
జెప్పుదుము । మట్లగంగి నిన్న పట్టపగలు - పూలపట్టు । పాన్పున
బున్నకొట్టి నిదురించగ - వుట్టిపై నున్నట్టి పెద్ద చట్టిలోని పాలన్ని
దాగియు । అట్టె దాన్మీద పూలదండలు గట్టి యుల్లరిబెట్టివచ్చెనె॥
విన్నా॥ చందానగంధిరొ వినవే - నాకు చెప్ప శిగ్గయ్యెను గదవే ।
సుందరాంగిరొ నీదు - సుతుడెంతొ పలుగాకె । సందచీకటి పెరటి

నందు - దారిని వచ్చి । అందముగ నొక తేలు పిల్లను - యిందవే యని జడను బెట్టియు । యిందువదనరో గెరటయా దొరనేలు కృష్ణుం డెందుబో యెనో॥ విన్నావటమ్మా యశోద॥

కృష్ణలీల.

కాంభోజి—అటతాళము.

వద్దూర యీ పని - రద్దికి మూలమా । గద్దారి తనమేలరా - హద్దుమీరి తోం వకడ్డాము రాకుర । బుద్ధి చెప్పించెద పుండరీకనేత్ర - వద్దుర నామేన గంధము రుద్దెదవేమిర నీకు। ముద్దుగాదిక లేచిపోర- మద్దుల బడగూల్చిన హరి॥ వద్దు॥ పరమ పురుష కొంగుబట్ట నచ్చెదవేమి - పాపాము గోపాలక । పంచశర జనక నా పదము వెంట రాకు - పదరా మునసబు కడకు । పరువు దీయించెద - దురుసు తవమిక వలదురా । మారవారుడవై నను జడియడిక నా - వ

జూచిన। నురుమురా = నీ పరువు దక్కదు పార్థసారథి॥ వద్దుర॥ మారజనక వినుము = మందలో నుండి నా। మగడు వచ్చేడి వేళ రా = దూరమారసి చూడు। దుడుకు తనమును వీడు – దూరముగ నునిల్వు। దూర్వాసనతచరణ = మురహరా నా వద్దనుండకు। మోసమా నిక నీదు పొందున = సరగునను నీదారి జనుమిా = సారసాయతలోచనా హరి॥ వద్దు॥ కళ్లబడిన తప్పు కాయదు నా మామ-కై జారుదీసునురా। కుళ్లబొడుచును = అత్తకుసుమా స్త్రీజనక నా। గూడ సమయముగాదు = కుంతి మాధవ దేవ వెళ్లరా। నా కెందుకీ యారళ్లు = మారాముళ్లు యిక మా యిళ్లకును రాబోకుర। నీ కాళ్లకును మొక్కెదను సామి॥ వద్దు॥ సారసాక్ష కృష్ణ సార్వభౌముడ నీకు = సాటి ఎవ్వరీ జగతిలో। వేరుకాయబోకు ధర గెడగెరటయా దొర నేలినావని = సారసాక్ష వింటిరా। నీ సంనిధి జేర్చుము సామి॥ వద్దూర యీా పని॥

4. కృష్ణలీల.

శ్రీరాగము—అటతాళము.

వీలుగాదు సామీ = నలుగురిలో నన్నల్లరి చేయకుమి । వీలుగాదని వేయి విధముల = వేడినను నన్నేల విడువవు। మేల యిది మగనాల నను - రవ్వల జేసేవు రాకు పైబడ॥ వీలు॥ మాట దక్కదోయి = నలుగురిలో నగుబాటు కాయకోయి । పూవులు కొప్పులోన ముడువకోయి - వద్దనగా నామేను ముట్టకోయి । మాటిమాటికి రాకు నా సరిబోటు లెరిగిన = నలుగురిలో నగుబాటు సేళన జేతురిక । కనుగీటు లింక చాలించు మిక్కడ॥ వీలు॥ అంటరాకుపోరా। చందనము నావంటికి బూయకురా = నా మగడు విన్న తంట దెచ్చునుగదరా। చాల్ చాలు యిక మా యింటికి రాకురా = వంటరిగ [illegible]

నికి । వెంట దర పుకు వచ్చెదవు నీ = కొంటె నడతలు గెరటయా దొరవింటె పరువుకు భంగ మొదవును॥ వీలు॥

5. కృష్ణలీల.

కాంభోజ—ఆదితాళము.

పోర యింతట చాలు నాసామి = పోరాట మేలర॥ పోర॥ మారజనక నాదు బావ క్రూరుడు బహు దుండగీడు । దూరమాలోచించబోడు ధూర్తువాడురా = మీరిమీరిజూచు ఏమి నేరనట్టియుండు మరది । యూరికె యనుమానపడును – నీరజాక్ష నిచట నిలువక॥ పోర॥ కంట బడిన నాదు తప్పు కాయడు నా మామ కాలకంటుడు బల్ మోటుబంటు తంట దెచ్చురా = మంటలమారి మేనత్త మహిలో లేని యాడది బల్ తంటకోరు యాడబిడ్డ । వింటె గెంటు యింట నుండి॥ పోర॥ కందర్పజనక నా యత్త కందిరీగవంటిది = పురంద

బాన్పు జేరి బలవించుచున్నదిరా । కోమలాంగి తాళదింక నిమిసము-
కోరిక దీర్చర గోపాల యీవేళ॥ సార॥ రమ్మిక శ్రీ గడగరటయా
ఖ్యనుత - రమణి నీకు దగియున్నదిరా । కొమ్మ నిన్ననమ్మి యున్న
దింకను - సమ్మతితో నాచాన బోంచి హారి॥ సారసాక్షి॥

౭. కృష్ణలీల-రక్షించవే ఈశ్వరమ్మ [అనే వర్ణ మట్టు.]

అమ్మ వినవే యశోదమ్మ - అల్లరి యీ దుడుకులు । యిమ్మహిలో
నీదు సుతుడు - మమ్ము నిలువనివ్వడే॥ అమ్మ॥ పట్టపగలు మొన్న
నాయిలు గుట్టుగాను జొచ్చెనే - వుట్టిమీద వెన్నకుండ వట్టిదిజేసి
వచ్చెనే॥ అమ్మ॥ రాత్రి నే నింటిలోను ప్రీతితో బవళించగ-పాత
తల్పులూడదన్ని - కోతిని పై వేశెనే॥ అమ్మ॥ ధరణి శ్రీ గడాన్వ
యు గౌరటయా ద్వార నేలిన-మురహారుడాని జడియమికను ముదితరో
మర్దింతుము అమ్మ

మంగళహారతి.

తీరైన వదినెలకు [అనే వర్ణ మట్టు.]

1. హారతివ్వారే మన శ్రీరామచంద్రులకు - సారసాక్షులు పర మాత్మునకు - జయజయ॥ హారా॥

2. శ్రీరామచంద్రులకు - సీతాసమేతులకు - వీరరాఘవులకు వెల దులందరు - జయజయ॥

3. దశరథ రాములకు - దశావతారునకు - దానవాంతకునకు - తరుణు లందరు వేగ॥ హారా॥

4. భాసురముగ గిరటయాళ్య - భక్తదాసపోషునకు - భానమూన హాస - చిద్విలాసునకు - జయజయ॥ హారా॥

5. కన్నాపురీశునకు - కరుణాంతరంగునకు - కాంచనాంబరునాకు - లక్ష్మీకాంతునకు - జయజయ॥ హారా॥

• సంపూర్ణము. •